# భారతీయ జనతా పార్టీ

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

తేదీ: డిసెంబరు 18, 2013

**రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారు, గౌరవ వ్యాపార, పరిశ్రమల మంత్రి శ్రీ ఆనంద్ శర్మ గారు బాలిలో జరిగిన డబ్ల్యు.టి.ఒ. యెక్క 9వ మంత్రుల స్థాయి సంప్రదింపులపై చేసిన వ్యాఖ్యలపై కోరిన వివరణ**

**సంప్రదింపుల నేపధ్యం:**

భారత వ్యవసాయ రంగాన్ని ఇంకా సరిదిద్ద వలసిఉన్నది. దేశ జనాభాలో 60 శాతం మంది జీవనానికి, ఉపాదికీ వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. దేశ గరిష్ట ఉత్పత్తికి (జి.డి.పి.) వ్యవసాయ రంగం 15 శాతంమాత్రమే దోహదపడుతున్నది. అందువలన, పరిశ్రమలు, వృత్తులలో ఉన్నవారికంటే వీరు ఇబ్బందులకు లోనయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నది.

వ్యవసాయ వ్యాపారాల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఒడుదుడుకులు వ్యాపార అవరోధాల నుండి ఉత్పన్నమైనవి కావు. అవి అమెరికా, ఐరోపా సంఘం (ఇ.యు.) లాంటి అభివృద్ధి చెందిన దేశాలు వారి రైతులకు ఇస్తున్న విస్తృత రాయితీల మూలంగా ఉత్పన్నమవుతున్నాయి. పచ్చ, బులుగు, పసుపు వర్ణాల పెట్టెలుగా పేర్కొనబడిన ఈ రాయితీల మొత్తం విలువ 400 బిలియన్ యు.ఎస్. డాలర్లు. ఇంతకి ముందు జరిగిన డబ్ల్యు.టి.ఒ. మంత్రుల స్థాయి సమావేశాలలో ఆసంస్థ యెక్క ఆశయ దిశను మార్చడానికి అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రయత్నించాయి. ఆ మార్పుల వలన ఇప్పుడు వ్యాపారంలో ఒడుదుడుకులు కల్పించే రాయితీలను తీసేస్తే తప్ప ప్రపంచ వ్యాపార సరళిని సుగమం చేసే అవకాశం లేదని నిర్ణయించారు. ఆ తరువాతనే అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ మార్కెట్టులోకి చొరబడే అవకాశాన్ని కల్పించాయి. కానీ, డిసెంబరు 6, 2013 నాడు తయారు చేసిన మంత్రుల ముసాయిదా ఇంతకి ముందు మార్చిన ప్రణాళికను ప్రక్కనబెట్టి, అభివృద్ధి చెందిన దేశాల ప్రణాళికను ముందుకు తెచ్చింది.

ఇప్పటికే 1995లో అమలులోకి వచ్చిన వ్యవసాయ రంగ ఒప్పందం (ఎ.ఒ.ఎ) వక్రీకరింపబడి ఉన్నది. ఎ.ఒ.ఎ ప్రకారం కనిష్ట స్థాయి రాయితీలు 10 శాతానికి మించరాదు, అది కూడా 1986-88 లోని ధరల ప్రకారం నిర్ణయింపబడుతుంది. గత 27 ఏండ్లలో వ్యవసాయ ఉత్పత్తుల ధరలు మిన్నంటాయి, దానివలన, పెరుగుతున్న ఆహార ధరల దృష్ట్యా 10 శాతం కనిష్ఠ రాయితీలు అనేవి ఇంకా తరిగి పోయాయి. ఆ లెక్కలో చూస్తే, డిసెంబరు 6, 2013 నాడు చేసిన ఒప్పందం అభివృద్ధి చెందిన దేశాల విజయం అని చెప్పవచ్చు.

ఈ నిర్ణయాలపై ఆక్షేపణలు, వాటినుండి ఉత్పన్నమయిన ప్రశ్నలు ఇలా ఉన్నాయి:-

**1. ఆ ఒప్పందం యొక్క దిశ ఏమిటి?**

కనిష్ట మద్దతు ధర (ఎం.ఎస్.పి.) ద్వారా భారత దేశంలో ప్రభుత్వం రైతులను ఆదుకొంటుంది. జీవనోపాదికోసం వ్యవసాయంమీద ఆధారపడే భారత వ్యవసాయదారులు, ఇతరదేశాల్లో రాయితీలుపొందే వ్యవసాయదారులతో పోటీ పడలేరు. ప్రభుత్వ సంస్థలు ఆహార ధాన్యాలను ముందు నిర్ణయించిన ధరలకు కొని, వాటిని రాయితీలు కల్పించి అవసరమైన పేదవారికి తక్కువ ధరకు అందజేస్తుంది. ఇది భారత ఆహార రాయితీ పధకం యొక్క సారాంశం. ఈ ఒప్పందం యొక్క ముఖ్యోద్దేశం ఎం.ఎస్.పి. ధరలకు చేసే కొనుగోళ్ళను క్రమీణా తగ్గించడం, విరివిగా రాయితీలు పొందే అంతర్జాతీయ రైతులు ఉత్పత్తి చేసిన ఆహార ధాన్యాలను భారత ఆహార రాయితీ కార్యక్రమానికి సరఫరా చేయడం.

2. **ఇది భారత రైతాంగాన్ని దెబ్బతీస్తుందా లేదా?**

భారత రైతాంగానికి ఇప్పుడు అందుబాటులో ఉన్న మార్కెట్టును ప్రక్కనపెట్టడం వలన ధరలు పడిపోతాయి, దానివలన రైతాంగం ఆత్మహత్యలకు పాల్పడుతుంది. తాత్కాలిక ఒప్పందంపై సంతకాలు చేసేముందు, చివరికి ఒప్పందంలో ఏ నిబంధనలు ఉంటాయనే విషయం బహిర్గతం చేయక పోవడానికి కారణం ఇదేనా? చివరి ఒప్పందం ఇదే దిశలో ఉండేపనయితే, ఈ ఒప్పందం భారత రైతాంగానికి అనర్ధం కలిగిస్తుంది.

**3. ముసాయిదా తయారీలో ఓడించేసారు:**

డిసెంబరు 6, 2013 నాటి ఒప్పందంలోని రెండవ పారాలో “ఈ ఒప్పందం నిర్ణయించిన తేదీ” అని వ్రాసి ఉన్నది. అంటే, ఆ రోజు, అంటే డిసెంబరు 6, 2013 నాడు అమలులో ఉన్న ఆహార

భద్రతా పథకాలు మాత్రమే అనుమతింపబడుతాయి. భారత జాతీయ ఆహార భద్రతా పథకం ఇంకా అమలులోకి రాలేదు. డిసెంబరు 6, 2013 నాడు చేసిన ఈ 'శాంతి ఒప్పందం' పరిధి నుండి ఈ పథకం తొలగింప బడుతుందా, అనేది ప్రశ్న.

**4. తనిఖీ**

ఒప్పందంలోని పారా 3లో మన ఆహార భద్రతా పథకం అంతర్జాతీయ తనిఖీకి సిద్ధం అన్నట్టు స్పష్టంగా పేర్కొన్నారు. అంటే, భారత దేశంలో వ్యవసాయం జీవనోపాదిగా ఉన్న రైతులవద్ద నుండి కొనుగోలు చేసి, అవసరమైన నిరుపేదలకు తక్కువ ధరకు పంచె ప్రక్రియపై ఇప్పుడు అంతర్జాతీయ తనిఖీ సాధ్యం.

**5. వెసలుబాటు**

ఇప్పుడు అమలులో ఉన్న ఆహార భద్రతా పథకాలకు అందుబాటులో ఉన్న వెసలుబాటు ఏమిటంటే వాటిని వివాద నివారణ వేదికకు లాగలేరు. కానీ, ఏ రాయితీనయినా ఈ ఆహార భద్రతా పథకం క్రిందికి రాదు అని అంతర్జాతీయ వివాద నివారణ వేదికలో వాదించే హక్కును అభివృద్ధి చెందిన దేశాలకు కల్పించడమే కదా. అంటే ఆహార భద్రత చట్టం క్రింద ప్రారంభించే పథకంను ఈ ఒప్పందం క్రింద సవాలు చేయవచ్చు, ఎందుకంటే అది 'శాంతి ఒప్పందం' పరిదికి బయట ఉంటుంది గనుక.

**6. ఉల్లంఘున వ్యతిరేక/దిగుమతి వ్యతిరేక పన్నులు:**

ఇప్పుడు అమలులో ఉన్న పథకాలను సవాలు చేయడాన్ని 'శాంతి ఒప్పందం' నిరోదిస్తున్నప్పటికీ, బాధిత దేశాలు ఉల్లంఘున వ్యతిరేక/సంరక్షణ పన్నులను సూచిస్తూ సవాలు చేయడాన్ని అది ఆపలేదు. డిసెంబరు 6 నాటి ఒప్పందం యొక్క నాల్గవ పారాలో ఎటువంటి అంశాలను సూచిస్తూ సవాలు చేయవచ్చు అనే విషయాలను పేర్కొన్నారు. దాని ప్రకారం, ఆహార భద్రతా పథకం క్రింద సేకరించే ఆహార పదార్థాలు వ్యాపార సంబంధాలను వక్రీకరించడం లేదని, ఇతర సభ్యులతో ఉన్న వ్యాపార సంబంధాలకు భంగం కలిగించడం లేదని అభివృద్ధి చెందుతున్న దేశం నిరూపించాల్సి ఉంటుంది. మామూలుగా అయితే ఒక పథకం వ్యాపార సంబంధాలను వక్రీకరిస్తున్నదని ఆరోపితులు నిరూపించాలి. కానీ ఈ

ఒప్పందం ప్రకారం ఆ బాధ్యతను రాయితీలు ఇచ్చే సభ్యునికి తరలించారు. ఒక దేశం యొక్క సంక్షేమ పథకం వ్యాపార సంబంధాలను వక్రీకరిస్తూ ఉన్నదని, దానివలన ఇతర దేశం యొక్క వ్యవసాయ ఉత్పత్తులకు అభివృద్ధి చెందుతున్న దేశంలో మార్కెట్టు చొరబాటు లభించడం లేదనీ సులువుగా వాదించవచ్చు. అదేవిధంగా, అభివృద్ధి చెందుతున్న దేశంలోని ఆహార భద్రత పథకం వలన మా దేశం ప్రజలకు ఆహార ధాన్యాల దిగుమతులు చేసుకోలేకున్నామని మరో సభ్యుడు ఆరోపించే అవకాశం కూడా ఉన్నది. ఈ రెండు సందర్భాల్లో, బాధిత దేశం ఉల్లంఘున వ్యతిరేక/సంరక్షణ పన్నులను సూచించవచ్చు. మనము ఎగుమతి చేసే ధాన్యాలపై అటువంటి పన్నులు విధించడం వలన, భారత దేశం ప్రతికూల పరిస్తితులను ఎదుర్కొంటుంది.

7. **కనిష్ట రాయితీల పరిమితిని ఉల్లంఘించడం ఇప్పుడు తప్పనిసరి**

భారత దేశం అభివృద్ధి చెందుతున్న దేశాలకు అందుబాటులో ఉండే కనిష్ట రాయితీల పరిమితిని సహజంగానే ఉల్లంఘించడం జరుగుతుంది. భారత ఆహార భద్రతా పథకం ఖర్చు రూ. 1,25,000 గా అంచనా వేశారు. అంతేగాక, ఎరువులు, విద్యుత్, రవాణా రాయితీలు భారత రైతులకు అందుబాటులో ఉన్నాయి. అలా, వ్యవసాయ ఉత్పత్తులకు వర్తించే రాయితీలు మొత్తం కలిసి 1986-1988 నాటి వ్యవసాయ ఉత్పత్తుల్లో 10 శాతంకంటే ఎప్పుడూ ఎక్కువగానే ఉంటాయి.

8. **వ్యాపార సదుపాయాలు:**

బాలి లో భారత దేశం ఖచ్చితంగా ఎటువంటి అంశాన్నీ సాధించలేదు. అది శాశ్వత పరిష్కారాన్ని నాలుగేళ్లపాటు వాయిదా వేసింది, అతికష్టమైన నిబంధనలు కలిగిన తాత్కాలిక పరిష్కారాన్ని ఆమోదించింది. దానికితోడు, అభివృద్ధి చెందిన దేశాలు ఎంతో కాలంగా కోరుతున్న వ్యాపార సదుపాయాలు కల్పించే విషయాన్ని కూడా ఆమోదించింది. సింగపూర్ లో జరిగిన మంత్రుల స్థాయి సమావేశంలో ప్రతిపాదించిన నాలుగు అంశాల్లో ఇది ఒకటి. దీనిని ఐరోపా సంఘం కాన్కున్ లో జరిగిన మంత్రుల స్థాయి సమావేశంలో తాత్కాలికంగా తొలగించింది. బాలి లో దీనికితోడు, వ్యాపార సదుపాయాలను కూడా ఒప్పందంలో తప్పనిసరిచేసింది. మన దేశం వ్యాపార సదుపాయాల ఒప్పందాన్ని ఆమోదించేప్పుడు, మనకు దానికి తగిన ప్రత్యామ్నాయ

సదుపాయాలను కోరే అవకాశం ఉండెను, కానీ దానిని మనము వినియోగించుకోలేదు. వ్యాపార సదుపాయం కల్పిస్తాము అనే ఒక్క అంశం పరిదిలోకి మార్కెట్టుకు చొరబాటు, రాయితీల నిర్మూలన అంశాలను కలిసికట్టుగా సాధించవచ్చు. కానీ దానిని మనము సాధించలేదు. బాలి లో చేసిన ప్రకటన భారత దేశానికి వ్యతిరేకం. ఈ నిజాన్ని ఒప్పుకోవడం పోయి, భారత దౌత్య బృందం మనము విజయం సాధించామని ప్రకటిస్తున్నది. (ముగిసింది)

(ఆర్.కె. సిన్హా)

కార్యదర్శి, బీజేపి పార్లమెంటరీ పార్టీ